## విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేది.23-04-2017.**

# బాల్యవివాహాన్ని అడ్డుకున్న డయల్ 100

ది.22.04.2017న రాత్రి 8.30 నిముషాల ప్రాంతంలో కంట్రోల్ రూంలోని డయల్ 100కు ఒక వ్యక్తి ఫోన్ చేసి ఇబ్రహింపట్నం పరిదిలో కేతనకొండలో 15 సంవత్సరాల వయస్సు కలిగిన బాలికకి వివాహం చేస్తున్నారని సమాచారం ఇచ్చారు. వెంటనే కంట్రోల్‌రూం సిబ్బంది వైర్‌లెస్ సెట్‌ద్వారా ఇబ్రహింపట్నం పోలీసులకు సమాచారాన్ని అందించగా, వెంటనే ఇబ్రహింపట్నం పోలీసు వారు ఘటనా స్థలానికి చేరుకుని విచారించి బాల్యవివాహం జరుగకుండా ఆపడం జరిగింది. సదరు బాలిక తల్లిదండ్రుల వద్ద మైనార్టి తీరే వరకూ వివాహం జరపరమని హామిపత్రాన్ని తీసుకోవడం జరిగింది.

వివరాల్లోకి వెళ్ళితే...ఇబ్రహింపట్నం కేతనకొండ రామాలయం సమీపంలో వెంకటరావు తన కుమార్తె అయిన తేజశ్రీ వయస్సు 15 సంవత్సరాలు వారి సమీప బందువైన వెంకటేశ్వరరావు వయస్సు 27 సంవత్సరాలు కు ఇచ్చి ది.22.04.2017న రాత్రి 10 గంటల సమయంలో వివాహం (బాల్య వివాహం) చేయాలనుకున్నారు.

ది.22.04.2017న రాత్రి 8.30 నిముషాల ప్రాంతంలో కంట్రోల్ రూంలోని డయల్ 100కు ఒక వ్యక్తి ఫోన్ చేసి ఇబ్రహింపట్నం పరిదిలో కేతనకొండలో 15 సంవత్సరాల వయస్సు కలిగిన యువతికి వివాహం చేస్తున్నారని సమాచారం ఇచ్చారు. వెంటనే కంట్రోల్‌రూం సిబ్బంది వైర్‌లెస్ సెట్‌ద్వారా ఇబ్రహింపట్నం పోలీసులకు సమాచారాన్ని అందించగా, వెంటనే ఇబ్రహింపట్నం పోలీసు వారు ఘటనా స్థలానికి చేరుకుని విచారించగా పెళ్ళికూతురు వయస్సు 15 సంవత్సరాలుగా తేలడంతో ఆ వివాహాని ఆపి పెళ్ళికూతరు తల్లిదండ్రులకు మరియు పెళ్ళి కుమారుడి తల్లిదండ్రులకు ఉమెన్ దవలప్‌మెంట్ మరియు చైల్డ్ వెలఫేర్ కమిటి వారి ద్వారా బాల్యవివాహాలు జరపడం వలన కలిగే అనర్ధాలు మరియు నష్టాల గురించి కౌన్సిలింగ్ ఇచ్చి వారి వద్ద నుండి సదరు పాపకు మైనారిటి తీరేవరకు వివాహం చేయమని హామి పత్రం తీసుకోవడం జరిగింది.

---xx----